క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి

మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: వర్షాల కారణంగా మున్సిపల్ పరిధిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డు ఏ క్యాబిన్ వద్ద సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, డీఈ సీహెచ్ ఉపేందర్‌తో కలిసి పరిశీలించారు. పెరుగు కుమార్, రవి, శ్రావణ్, అనిల్ పాల్గొన్నారు.

గురుకుల పోస్టుల్లో ప్రాధాన్యతనివ్వాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని మైనార్టీ గురకుల పాఠశాల, కళాశాలల్లో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల ఖాళీలను తక్షణమే భర్తీ చేసి స్థానిక ముస్లిం, మైనార్టీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఇస్లాహే మాషిరా ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ కోరారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి శ్రీనివాస్‌కు నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



గూడూరు: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటారని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంతోపాటు బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణమాసోత్సవంపై పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.

ప్రియురాలి దీక్ష

నర్సింహులపేట: ప్రేమించిన ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు మౌన దీక్ష చేస్తుంది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జంపాల కల్పన అదే గ్రామానికి చెందిన ముండ్ల మహేశ్ రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని దీంతో దీక్ష చేస్తున్నట్లు తెలిపింది. 9నెలల క్రితం వివాహం చేసుకున్నానని, అతన్ని వదిలేసి రావాలని మహేశ్ చెప్పాడని, వచ్చిన తర్వాత మోసం చేసి తిరుగుతున్నాడని కల్పన వాపోయింది.

కోల్‌కతా నిందితులను శిక్షించాలి

దంతాలపల్లి: కలకతా అత్యాచార, హత్యకు గురైన వైద్య విద్యార్థిని కేసు నిందితులను శిక్షించడంలో అక్కడి ప్రభుత్వం పురోగతి సాధించలేదని సీపీఐ ఎంఎల్ న్యూడెమ్రకసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి లింగన్న అన్నారు. పెద్దముప్పారంలో గురువారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

సర్వే పరిశీలన

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లిలో వరదతో నష్టపోయిన ఇళ్ల వివరాల కోసం రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం గ్రామంలో జరుగుతున్న సర్వేను జిల్లా మహిళాభివృద్ధి అధికారి వరలక్ష్మి పరిశీలించారు. గ్రామంలో వరదలతో నష్టపోయిన పలు ఇళ్లను పరిశీలించిన వరలక్ష్మి సర్వే ద్వారా నష్ట వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, ఆర్ఐ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

గార్ల: మండలంలోని పూమ్యాతండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో గత నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి తాగునీటి సరఫరా చేసే రక్షిత మంచినీటి పథకానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా, ఇదే విషయంపై విద్యుత్ ఏఈ మహేంద్రబాబును సాక్షి వివరణ కోరగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని, నేటి నుంచి నీటి సరఫరా యదావిధిగా కొనసాగుతుందన్నారు.

నియామకం

మహబూబాబాద్ రూరల్ : ఐఎన్టీయూసీ అర్బన్ అధ్యక్షుడిగా మందాటి శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి వీరేందర్ గురువారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. శ్రామిక సంఘాలపైన అవగాహన ఉన్న శ్రీనివాస్ నియామకంతో సంఘం బలోపేతం అవుతుందని వీరేందర్ పేర్కొన్నారు.

కుర్చీల అందజేత

కేసముద్రం: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం కేసముద్రంస్టేషన్ జెడ్పీ హైస్కూల్‌కు 1993–94 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20 కుర్చీలను అందజేశారు.

పోక్సో కేసు నమోదు

నెల్లికుదురు: మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికను మైనర్ బాలుడు వేధించిన ఘటనలో గురువారం పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం.

వందల ఎకరాల్లో పంట నష్టం



పెద్దచెరువుకు గండి పడి పొలంలోకి ప్రవహిస్తున్న వరదనీరు

చిన్నగూడూరు: భారీ వర్షాలకు వాగులు, వంకలు, చెరువుల్లో వరదనీరు చేరి మండల వ్యాప్తంగా 650 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారుల అంచనా వేస్తున్నారు. మండలంలోని ఆకేరు వాగు, జిన్నెలవాగులు ఉధృతంగా ప్రవహించి, జయ్యారంలోని రెండు చెరువులు తెగిపోయి పంట పొలాలు నీట మునిగి పూర్తిగా ధ్వంసమయ్యాయి. జయ్యారం చెరువుల ఆయకట్టలు తెగి దాదాపు 300 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. అధికారులు మొదటిరోజు సర్వే నివేదిక ప్రకారం జయ్యారంలో 28 ఎకరాలు, ఉగ్గంపల్లిలో 37 ఎకరాలు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం

వరదల వల్ల విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని మహబూబాబాద్ ఎస్ఈ నరేష్, తొర్రూర్ డీఈ మధుసూదన్ అన్నారు. మండల వ్యాప్తంగా రూ.25 లక్షల నష్టం అంచనా వేసినట్లు తెలిపారు.

చెరువు కట్టల కోత...రైతుల గుండెకోత

నెల్లికుదురు: భారీ వర్షాలతో చెరువు కట్టలు తెగిపోయాయి. మండలంలోని చిన్ననాగరం శివారు ఎర్రగుంట చెరువు, రావిరాల, రాజులకొత్తపల్లి, ఆలేరు, నెల్లికుదురు గ్రామాల పరిధిలోని 11 చెరువుల కట్టలు తెగిపోయాయి. దీంతో వందల ఎకరాల భూములు కోతకు గురై వరి పంటలు దెబ్బతిన్నాయి. మండలంలో మొత్తం 4వేల ఎకరాలపైనే పంటలు దెబ్బతిన్నాయి. 122 ఇళ్లలోకి వరదనీరు చేరి 8 గృహాలు పూర్తిగా కూలిపోగా 22 పాక్షికంగా దెబ్బతిన్నాయి. 203 మేకలు, గొర్రెలు, పాడి గేదెలు, 5వేలబాయిలర్ కోళ్లు వరదలో కొట్టుకుపోయాయి. వరద ముంపుకుగురైన గ్రామంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారథి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రావిరాల గ్రామంలో సీపీఐ బృందం గురువారం పర్యటించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకన్న, స్వామి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, కుమార్, రవి, నాగన్న వెంకటేశ్వర్లు అఫ్జల్ పాల్గొన్నారు.

మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం పంటల సర్వే నిర్వహించినట్లు ఏఓ షేక్ యాస్మిన్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 2,320 ఎకరాలల్లో వరి, 504 ఎకరాల్లో పత్తి, 76 ఎకరాలల్లో మొక్కజొన్న పంటలు దుబ్బతిని రైతులు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు మె తెలిపారు.

నర్సింహులపేట: మండలంలో భారీ వర్షానికి పంటపొలాల్లో ఇసుక మేటలు, రాళ్ల కుప్పలు మిగిలాయి. పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు గురువారం నర్సింహులపేట మండల వ్యవసాయశాఖ అధికారి వినయ్ కుమార్, ఏఈఓలు పలు గ్రామాలో పర్యటించారు. వంతడపల లో పర్యటించి ముత్యాలమ్మ కుంట తెగిన ప్రవాహంతో దెబ్బతిన్న పంటలు చూశారు. ఏఈవోలు జయపురం, బక్కతండ, బాస్‌తండా, అక్కిరాల ప్రాంతాల్లో పర్యటించారు.



తెగిపోయిన రావిరాల పెద్ద చెరువు కట్ట

కురవి: నేరడలో వర్షాలకు దెబ్బతిన్న వరి, ఇతర పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి గుంటక నరసింహరావు గురువారం పరిశీలించారు. వరి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని రైతులకు సూచించారు. ఏఈఓ విజేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతీ ఒక్కరిని ఆదుకుంటుంది



దెబ్బతిన్న వరిని పరిశీలిస్తున్న రామచంద్రునాయక్

నర్సింహులపేట: వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలంలోని నర్సింహులపేట బంధం చెరువు కింద పంటలను, గోల్‌బోడ్కు తండా కుంట గండి, వంతడపల గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో అధికారులు శాఖల వారీగా జరిగిన నష్టాన్ని పరిశీలించి నివేదిక అందగానే పరిహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జినుకల రమేశ్, నాయకులు లింగారెడ్డి, సామిరెడ్డి, రాజశేఖర్, సతీశ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల, రేపోణి, దాట్ల గ్రామాల్లో గురువారం ఆయన సందర్శించారు. దాట్ల పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవంలో విప్ పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు బట్టునాయక్, రాము, నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులు అధైర్యపడొద్దు..

- ఎమ్మెల్యే మురళీనాయక్



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు, ప్రజలు అధైర్యపడొద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. భారీ వరద నీటి ప్రవాహానికి తెగిపోయిన మహబూబాబాద్ మండలంలోని అయోధ్య చెరువు కట్టను ఎమ్మెల్యే గురువారం సందర్శించి వెంటనే మరమ్మత్తులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నష్టపోయిన రైతుకు ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున అందిస్తామని, వరద ప్రవాహంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా.. పర్వతగిరిలో వరద ప్రవాహానికి నష్టపోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించి, స్థానిక చెరువు కట్టను నీటి ప్రవాహాన్ని సందర్శించారు. వరద ఉప్పొంగినప్పుడల్లా నీటి ప్రవాహానికి చెరువుకు ఆనుకుని ఉన్న ఇళ్లు చిన్నాభిన్నం అవుతున్నాయని.. వాగు వాలు పక్కన గోడ ను నిర్మిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కోరారు. సంబంధిత డీఈ, ఏఈలకు ఎమ్మెల్యే మురళీనాయక్ ఫోన్ చేసి గోడను నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

పంటపొలాల్లో ఇసుక మేటలు



సూరారం చెరువు మత్తడి నీటితో పంటపొలాల్లో మేటలు వేసిన కంకర, ఇసుక

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె రైల్వేస్టేషన్ సమీపంలో గల 418 కిలోమీటర్ వద్ద వరదనీటి ఉధృతికి రైల్వేట్రాక్ దెబ్బతినడంతోపాటు సుమారు 30 ఎకరాల వరిపంట పొలాలు కొట్టుకుపోయి ఇసుక మేటలు వేశాయి. వెంకటగిరిలో సూరారం చెరువు మత్తడి పోయడంతో రోడ్డు కొట్టుకుపోయింది. పంటపొలాల్లో ఇసుక, కంకర మేటలు వేశాయి. బోడగుట్ట తండానుంచి వాచ్యాతండా రహదారికి గండి పడటంతో పంటపొలాల్లో మట్టి పేరుకుపోయింది. ఇనుగుర్తి మండల కేంద్రంలో గురుకుల బాలికల హాస్టల్ సమీపంలోని పెద్ద కల్వర్టుకు గండి పడటంతో పంటపొలాలు నీట మునిగాయి. తాళ్లపూసపల్లిలో చెరువు మత్తడి నీరంతా ఉధృతంగా ప్రవహించడంతో పంటలు కొట్టుకుపోయి, ఇసుక మేటలు వేశాయి.

దంతాలపల్లి: భారీవర్షాలకు వచ్చిన వరదలతో కన్నీరే మిగిలిందని దాట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాట్ల, చిలంచర్ల గ్రామాలమధ్య నూతన రోడ్డు నిర్మించే క్రమంలో పోసిన కంకర వరదతాకిడికి పొలాల్లో పేరుకుపోయింది.

దాతృత్వాన్ని చాటుకున్న జిల్లా పోలీసులు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎస్పీ

మరిపెడ రూరల్: భారీ వానలతో వచ్చిన ఆకేరు వాగు వరద ఉల్లెపల్లి గ్రామాన్ని చుట్టుముట్టింది. ఈనేపథ్యంలో దాతల సహకారంతో గురువారం ఎస్పీ రాంనాథ్ కేకన్ 150 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, మరిపెడ సీఐ రాజు, ఎస్సై సతీష్, సీరోలు ఎస్సై నగేష్ పాల్గొన్నారు.

బయ్యారం: మొట్లతిమ్మాపురం వాసులకు గురువారం డీఎస్పీ తిరుపతిరావు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. డీఎస్పీ, గార్ల–బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి వట్టేరు వాగుదాటి గ్రామానికి చేరుకున్నారు.

నెల్లికుదురు: రావిరాలలో వరద బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ తొర్రూర్ సేవా తరుణి డాక్టర్ నాగవాణి, శ్రీదేవి, రజిత, రాధిక, పద్మ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. నెల్లికుదురు ప్రభుత్వ పాఠశాల పూర్వవిద్యార్థులు రావిరాల బాధితులకు సరుకులను అందించారు.

అండగా నిలుస్తున్న దాతలు

డోర్నకల్: ఆకేరు వరద బాధితులకు తొడేళ్లగూడెం శివారు ఎస్‌కే ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం క్వింటా బియ్యం, 4 క్వింటాళ్ల కందిపప్పు, వంటనూనె సిద్ధం చేయగా ముల్కలపల్లిలో బాధితులకు తహసీల్దార్, ఎంపీడీఓ, దాతలు అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరంలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది

మరిపెడ రూరల్: సీజనల్ వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు గుగులోతు రవి అన్నారు. మరిపెడ మండలం సీతారం తండా, బాల్నిధర్మారం, ఉల్లెపల్లి, ఎల్లంపేట, జిమ్మికుంటతండా, చిల్లంచర్ల, బుర్కితండా, తానంచర్ల గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాల ద్వారా 280 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సాయి, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు నర్సయ్య, ఏఎన్ఎంలు పద్మ, రాములమ్మ, మోహినమ్మ, నాగమణి, శ్రీదేవి, ఝాన్సీ, రోజామణి పాల్గొన్నారు.

శంకర్‌తండాలో వైద్య శిబిరం

పెద్దవంగర: మండలంలోని మోత్యా తండా పంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం, ఇతర సమస్యలు ఉన్నవారిని పరీక్షించి మందులు అందించారు. ఎంఎల్‌హెచ్‌పీ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఏఎన్ఎం బూబ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- వరదముంపు ప్రాంతాల్లో పర్యటన



మరిపెడ రూరల్: సీతారాంతండాలో బాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న సత్యవతిరాథోడ్

మరిపెడ రూరల్: భారీ వర్షాల కారణంగా ఆకేరు వాగు ముంపునకు గురైన మరిపెడ మండలం సీతారాంతండా బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మరిపెడ మండలం సీతారాంతండాను ఆమె సందర్శించారు. బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నెహ్రూనాయక్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కోరారు. మండలంలోని ముల్కలపల్లి, మన్నెగూడెం, మోదుగ్గడ్డతండా గ్రామాల్లో వరదతో ధ్వంసమైన బ్రిడ్జి, రోడ్లు, పంటపొలాలను పరిశీలించిన ఆయన ఇళ్లు మునిగి నష్టపోయిన బాధితులను పరామర్శించారు. మధుసూదన్, మన్యుపాట్ని, శరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్, సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని చోక్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలో పంటలకు నష్టం వాటిల్లిన ప్రాంతాలను సేవాలాల్ సేన బృందం గురువారం పరిశీలించింది. సురేష్, రాంబాబు, బోడ సుమన్ పాల్గొన్నారు. వరద పీడిత ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండలం వెంకన్న అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం బృందం మహబూబాబాద్ మండలంలోని వీఎస్.లక్ష్మీపురం, హాజరియా తండా గ్రామాలను గురువారం సందర్శించింది. కామ్రేడ్ హలావత్ లింగన్న, నాయకులు పాపయ్య, లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కురవి: వర్షంతో నష్టపోయిన వరి పొలాలకు ఎకరానికి రూ.30వేల పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అయ్యగారిపల్లి, మోద్గులగూడెం, సూదనపల్లిలో పొలాలను సీపీఐ బృందం పరిశీలించింది. కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని సేవాలాల్ సేన రాష్ట్ర కో–కన్వీనర్ వెంకన్న నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నేరడ శివారు రాయినిపట్నం వద్ద నేలకొరిగిన బీర తోటను పరిశీలించారు.

గార్ల: భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. డోర్నకల్ ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం తొడేళ్లగూడేనికి చెందిన దండుగుల వెంకన్న(45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 4న మద్యానికి డబ్బు ఖర్చు చేస్తున్నావని ప్రశ్నించడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో వెంకన్న ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మహబూబాబాద్ ఆసుపత్రికి.. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం

మహబూబాబాద్ రూరల్ : డీసీసీబీ విశ్రాంత ఉద్యోగి పి.శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు రూ.10వేలు పంపించారు. ఈమేరకు డీసీసీబీ ఏజీఎం బీ.కృష్ణమోహన్ బాధిత కుటుంబ సభ్యులకు గురువారం నగదును అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్ రజిత, బ్యాంక్ యూనియన్ ప్రెసిడెంట్ వెంకన్న పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని చెంద్రుగూడేనికి చెందిన బైరి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. మాజీ సర్పంచ్ నూనావత్ రమేశ్ నాయక్ గురువారం పరామర్శించారు. ఖర్చుల నిమిత్తం కొంత నగదుతోపాటు బియ్యం అందించారు.

ముంపు బాధితులకు చేయూత

మరిపెడ రూరల్: ముంపునకు గురైన మండలంలోని సీతారాంతండా వాసులకు కిషాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్‌నాయక్ చేయూతనందించాడు. కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. నిర్వహణ బాధ్యతను మండల ఇన్‌చార్జిలు అయిన ఎడెల్లి వెంకన్న, కారంపాడి వెంకటేశ్వర్లు అప్పగించారు. వారు బాధితుల కుటుంబాలకు అందజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్/ మహబూబాబాద్ అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రవి, సూర్యం డిమాండ్ చేశారు. స్థానిక గాంధీపార్క్‌లో గురువారం మున్సిపల్ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలన్నారు. పని భారం పెరిగినందున ప్రతి వార్డుకు ఆరుగురు కార్మికులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, రూ.1,000 ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో యాకయ్య, రాములు, వెంకన్న, శ్రీను, బాలు, మహేందర్, సుజాత, అచ్చమ్మ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మించాలి



గార్ల: పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం పాకాల ఏటి వద్ద అఖిలపక్షం నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఏటిపై బ్రిడ్జి లేకపోవడంతో ప్రతీ ఏటా వర్షాకాలంలో రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటారన్నారు. నాయకులు కందునూరి శ్రీనివాస్, కట్టిబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, జి సక్రు, జంపాల వెంకన్న, అంబటి వీరస్వామి, పోతుల నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రులపై విమర్శలు తగదు

బయ్యారం: ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు విమర్శలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ మండల నాయకుడు తాడబోయిన ప్రభాకర్‌యాదవ్, కందుకూరి ప్రదీప్ అన్నారు. గురువారం బయ్యారంలో వారు విలేకరులతో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు స్థాయికి మించి విమర్శలు చేయటం మానుకోవాలన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి



తొర్రూరు: పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా పరిశుభ్రత పాటించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వేణుమాధవ్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఒక కుటుంబంలోని ఓటర్లంతా ఒకే వార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ పనులు సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ఎంపీఓ పూర్ణచందర్, ఏపీఓ మధు, ఈసీ బిందు, సీనియర్ పంచాయతీ కార్యదర్శి నిషాంత్ పాల్గొన్నారు.

పరామర్శ

కేసముద్రం: మండల కేంద్రంలోని సంతోష్‌నగర్ కాలనీ, అమరవీరులస్థూపం, అంబేద్కర్‌సెంటర్, హైస్కూల్ ఎదురు కాలనీల్లో వరదముంపుకు గురైన బాధిత కుటుంబాలను జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్‌నాయక్ గురువారం సాయంత్రం పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్ : రెడ్యాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



దోర్నకల్: మన్నెగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో గురుపూజోత్సవం..





తొర్రూరు రూరల్: అరిపిరాల స్కూల్‌లో



మహబూబాబాద్ అర్బన్: ఈదులపూసపల్లిలో..

జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పలుపాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించగా.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటివిద్యార్థులకు బోధించారు.

– సాక్షి నెట్‌వర్క్

విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు

తొర్రూరు: వరద బాధితులకు చేయూత అందించాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో విద్యార్థులు విరాళాలు సేకరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. జలవిలయంతో రోడ్డున పడ్డ బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, సువర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, అన్నపూర్ణ, రాంబ్రహ్మాచారి, అనిత, శివ, రామకృష్ణ పాల్గొన్నారు.